874) ముఖారి

ప॥ కలలోనే యిరువురము అలిగి వేగ । కలయనుచు తెలిసి నిను కౌగిలించితిరా ॥

చ॥ అలుగుదురె సతులు బతులనగా వినగ- । నలవాటు లేక నే నలుగుచుండుదురా ।
అలిగితట వురక నీవంత నాతోను మరి- । నలుగులౌనట పూవులంతలోపలనే ॥

చ॥ చందురుడే సూర్యుడై జరగ మిగుల । కెందమ్ములవుర నా కెంగేలుదోయి ।
గందమే తోచెనట కస్తూరియనగ నా- । చందమపుడొకలాగు చందమవునటరా ॥

చ॥ విటవరుడ కోనేటివిభుడ నీ- । వెటు దొలంగిన దేహమెట్టు నిలుపుదురా ।
యిటువలెనె మనలోన నెలమి మరచి । తటుకనను గలయనుచు తలకి తెలిసెనురా ॥